

'నుడా' ఛైర్మన్‌కు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నుడా) ఛైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని మంగళవారం జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. నగరం లోని బీవీనగర్ లో ఉన్న నుడా కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, నగర ప్రధాన కార్యదర్శి శనివరపు అజయ్ బాబు, డివిజన్ ఇంచార్జీ , జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు

తెల్లరాయి మైన్స్‌లో టిడిపి దిద్దుబాటు..!

సైదాపురం తెల్లరాయి మైన్స్ విషయంలో కూటమి ప్రభుత్వం ప్రజలు, మైన్ లీజుదారుల ముందు ముద్దాయిగా నిలిచింది.గత ప్రభుత్వం చేసిన తప్పులనే మళ్లీ చేసుకునేందుకు చేసిన ప్రయత్నాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చింది. సుమారు 10 వేల మంది కార్మికులు, కొందరు మైన్స్ లీజుదారుల కడుపుకొట్టి కొందరు వ్యక్తులు దోపిడీ చేయడానికి ప్రయత్నాలు చేశారనే విమర్శలొచ్చాయి. ముగ్గురు ఎంఎల్ఎలు, పార్టీ సీనియర్ నాయకులు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. మైన్స్ వెనుక ఓ ప్రజాప్రతినిధి పేరు ప్రముఖంగా వినిపించింది. మైన్స్ విషయంలో నాకు ఎలాంటి సంబందమూ లేదని, ఈ గోల తనకు వద్దని చెప్పినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఒరిజినల్ లీజ్‌దారులకే వాటిని కేటాయించాలనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మనుబోలు వద్ద ఫ్యాక్టరీకి ఏర్పాట్లు సాగుతున్నాయి., తాను చట్టపరంగానే వ్యాపారం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది..

- ○నా కొద్దు ఈ గోల అన్న నెల్లూరు పెద్దారెడ్డి
- ○లీజుదారులకు చిగురిస్తోన్న ఆశలు
- ○మనుబోలు వద్ద ఫ్యాక్టరీ పనులకు సన్నాహాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సైదాపురం తెల్లరాయి మైన్స్ కేటాయింపుల విషయంలో ఆర్నెల్లు గడిచినా ప్రభుత్వం ఏలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. గత ప్రభుత్వంలోని మంత్రులు, ఎంఎల్ఎలు, నాయకులు అప్పులు చేశారని, కూటమి ప్రభుత్వం వస్తే సరిచేస్తామని హామీ ఇచ్చారు. నూతన ప్రభుత్వం వచ్చి ఆర్నెల్లు గడుస్తున్నా మైన్స్ పాలసీ తీసుకురాలేదు. వైసిపి ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు అడ్డూఅదుపు లేకుండా తెల్లరాయి తరలించారు. అప్పట్లో మైన్స్ లీజుదారులను కాదని, వైసిపి నేతలు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వస్తే తమ పరిస్థితి మారుతుందని భావించిన విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రభుత్వంలోనూ వైసిపి నుంచి వచ్చిన కొందరు నాయకులు తెల్లరాయి మైన్స్ స్వాధీనం చేసుకోడానికి ప్రయత్నాలు చేశారు. గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి ఎంఎల్ఎలకు తెలియకుండా నెల్లూరు నగరానికి చెందిన నాయకునికి మైన్స్ కేటాయించినట్లు తెలిసింది. నెల్లూరు పెద్దారెడ్డిగా పేరున్న ప్రజా ప్రతినిధి జోక్యంతోనే ఇదంతా జరుగుతుందనే ప్రచారం సాగింది. తమ ప్రాంతంలో మాకు సంబందం లేకుండా ఒక్క లారీనీ వెళ్లనివ్వమని ఎంఎల్ఎలు హెచ్చరికలు జారీచేసినట్లు తెలిసింది. సైదాపురం ప్రాంతంలో మైన్స్ కూలీలు, ఫ్యాక్టరీ కార్మికులు, టైల్స్ ఫ్యాక్టరీ కార్మికులు, జెసిబి, లారీ, హిటాచీ డ్రైవర్లు సుమారు 10 వేల మందికి దాదాపు ఆర్నెల్ల నుంచి పనులు లేవు. టైల్స్ ఫ్యాక్టరీ యజమానులు ముడిసరుకును చెన్నయ్ నుంచి భారీ మొత్తం చెల్లించి

మనుబోలు వద్ద మైనింగ్ ఫ్యాక్టరీ ఏర్పాట్లు జరుగుతోన్న దృశ్యం

తెచ్చుకుంటున్నారు. దీంతో భారీగా నష్టపోతున్నారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర, నారా లోకేష్‌ను కలిసినా ఫలితం దక్కలేదు. టిడిపి పెద్దలను కలుసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఇక్కడ ఒకరిద్దరు నాయకులు ఈ విషయంలో జోక్యం చేసుకోవడంతో పార్టీలోని సీనియర్ మంత్రులు, నాయకులు వ్యతిరేకించారు. ఇదే జరిగితే పార్టీకి చెడ్డపేరు వస్తుందని, ఇప్పటికే జిల్లాలో మైన్స్ విషయంలో పార్టీ నష్టపోయిందని తేల్చిచెప్పినట్లు తెలిసింది. ఇటీవల ఇచ్చిన మైన్స్ లీజును ప్రభుత్వం రద్దు చేసినట్లు తెలిసింది. ఈ విషయంలో ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపట్టినట్లు సమాచారం. మైన్స్ ఉన్న పాత లీజుదారులకే అను మతులు ఇచ్చేలా చూడాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయంపై స్థానిక ఎంఎల్ఎలు, కొందరు నేతల మధ్య హైదరాబాద్ సయోధ్య కుదిర్చే పనిలో పెద్దలు ఉన్నట్లు సమాచారం.

నా కొద్దు ఈ గోల..!

పెద్ద మనిషిగా, ప్రజా ప్రతినిధిగా పేరున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేరు మైన్స్ విషయంలో ప్రధానంగా ముందుకు వచ్చింది. ఈ ప్రచారానికి తెరపడినట్లు సమాచారం. ఇటీవల సైదాపురం ప్రాంతంలోకి మైన్స్ యజమానులు ఆయనతో ప్రత్యేకంగా సమావేశమైనట్లు తెలిసింది. మైన్స్ విషయంలో తాను జోక్యం చేసుకోనని, నాకు అసలు సంబంధం లేదని, అసత్య ప్రచారం చేస్తున్నారని కుండబద్దలు కొట్టినట్లు సమాచారం. తన పేరు ఎవరు చెప్పినా నమ్మొద్దని మీ వ్యాపారాలు న్యాయపరంగా, అనుమతులు తెచ్చుకోవచ్చునని, వ్యాపారులకు చెప్పినట్లు సమాచారం. తాను ఫ్యాక్టరీ నిర్మాణం చేసుకుంటానని, మీరు తెల్లరాయి మార్కెట్ రేటుకు తనకు చెల్లించొచ్చునని చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. మంచి వ్యక్తిగా, ప్రజా ప్రతినిధిగా, సేవా తత్పరులుగా పేరు తెచ్చుకొని మైన్స్ విషయం చెడ్డ ప్రచారం జరగడం పట్ల వేమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. మనుబోలు వద్ద ఫ్యాక్టరీ ఏర్పాటుకు పనులు జరుగుతున్నట్లు సమాచారం. తెల్లరాయి విషయంలో ఆర్నెల్ల నుంచి జరుగుతోన్న రగడకు ఇప్పుడైనా తెరపడుతుందా ? లేదా మరో కోణంగా వ్యవహారం నడుపుతారా ? చూడాల్సి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టనివారణ చర్యలు తీసుకోకపోతే జిల్లాలో టిడిపికి, కూటమి ప్రభుత్వానికి కొలుకోలేని దెబ్బతగులుతుందని పార్టీ పెద్దలు చెవులు కొరుక్కుంటున్నారు. పార్టీ అధిష్టానం ఎలాంటి నిర్ణయమూ తీసుకుంటుందో చూడాలి.

వెంకటశేషయ్యకు రిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు :మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, మాజీ జడ్‌పిటిసి మందల వెంకట శేషయ్యకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఓ వితంతు మహిళ తనను మందల వెంకట శేషయ్య లైంగికంగా వేధిం చారని వెంకటాచలం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో వెంకట శేషయ్యపై పలు సెక్షన్లలో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు మందల వెంకట శేషయ్యను సోమ వారం పోలీసులు అరెస్టు చేసి రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. మంగళవారం రూరల్ పోలీసులు కోర్డులో హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించింది.

రైతులకు యూరియా సరఫరా చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో వరి సాగుబడి చేసుకుంటున్న రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎపి కౌలు రైతు సంఘం, ఎపి రైతు సంఘం డిమాండ్ చేశాయి. మంగళవారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో రైతు సంఘాల జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య మాట్లాడారు. జిల్లాలో ఏర్పడిన యూరియా కొరతకు ప్రధాన కారణం జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే కారణమన్నారు.ఈ నెల 14న జరిగిన ఐఎబి సమావేశంలో 5 లక్షల ఎకరాల్లో పంట సాగబడికి అవసరమైన నీటిని సరఫరా చేసేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. అందుకు తగిన విధంగా యూరియా సరఫరా చేసేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు ఎందుకు తీసుకోలేకపోయారో అర్థం కావడం

మాట్లాడుతున్న రైతు , కౌలు రైతు సంఘాల నాయకులు

లేదన్నారు..ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఎపి కౌలు రైతు సంఘం అధ్యక్షులు ముత్యాల గురున్నాథం మాట్లాడుతూ వరి పంట సాగుబడి ప్రారంభమైంది, గడిచిన నెల రోజుల నుంచి రైతాంగం వరినాట్లు ప్రారంభించినప్పటికీ మరి కొంత మంది రైతాంగా వరినాట్లు చేయాల్సిఉందన్నారు. ఎపి కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి, కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గండవరపు బుజ్జయ్య పాల్గొన్నారు.

వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

నేటి సాంకేతిక యుగంలో వినియోగదారులకు తమ హక్కుల గురించి అవగాహన ఎంతో ముఖ్యమని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు.మంగళవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లోని డిఆర్‌డిఎ సమావేశం హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి శేఖర్ తో కలసి వినియోగదారుల హక్కుల గురించి నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ నగదు బహుమతులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జాతీయ వినియోగదారుల దినోత్సవం నకు "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం" అనే ఇతివత్తాన్ని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రోజు రోజుకి పెరుగుతున్న డిజిటల్ కొనుగోళ్ల లో వినియోగదారులు మోసపోకుండా ఉండటమే కాకుండా తమ హక్కుల గురించి గుర్తెరగాలన్నారు. ఈ సమావేశంలో డి ఎస్ ఒ వెంకట రమణ, జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు శ్రీనివాసులు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, తునికలు కొలతలు శాఖ డిప్యూటీ కొంట్రోలర్ ఐజాక్ ఉన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు

సిఎం సహాయ నిధి పేదలకు మేలు చేస్తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మొత్తం 13 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తం రూ. 7,63,731/- చెక్కులను టిడిపి కార్యాలయంలో మంగళ వారం 13 మంది లబ్ధిదారులకు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి డబ్బులను బాధితులు సద్వినియోగం చేసుకోవాల నిసూచించారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి -కందుకూరు

ఫిబ్రవరి 1 2 3 తేదీల్లో నెల్లూరు నగరంలో జరుగుతున్న సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శిజీవీబీ కుమార్ తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్ లో ఎస్. డి గౌస్ బాషా అధ్యక్షతన ఉలవపాడు, వలేటివారిపాలెం మండలాల చెందిన నాయకులతో ప్రాంతీయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జివిబి కుమార్ మాట్లాడారు. మహాసభల జయప్రదంపై చర్చించారు.

2న చేపల చెరువులకు వేలం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని నాయుడుపాలెం గ్రామ పంచాయతీలో పాత చెరువు, కుంటి చెరువులలో చేపలు పెంచుకునేందుకు 01-07-2024 నుండి 30-06-2025 వరకు వేలం పాట నిర్వహిం చనున్నారు. ఈ వేలం జవనరి 2, 2025 నాయు డుపాలెం లోని గ్రామ సచివాలయంలో నిర్వహి స్తామని పంచాయతీ కార్యదర్శి పి రమేష్ బాబు తెలి పారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు 50 00/- ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చునని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలు : ఇంటూరి

ప్రజాశక్తి -కందుకూరు

పట్టణంలో ప్రజలకు అధికారులు, వార్డు సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా మెరుగైనసేవలందించాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం మునిసిపల్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేయటంలో అలసత్వం హించొద్దన్నారు. వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేసేందుకు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ ఎంఎల్ఎ ప్రారంభించారు. కమిషనర్ కొర్రపాటి అనూష, డిఈ గణపతి, అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలు పూర్తి చేస్తాం..

మాట్లాడుతున్న షరీఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ తెలిపారు. మంగళవారం రూరల్ మండలం అక్కచెరువుపాడులోని ఎపి మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను మైనార్టీ సంక్షేమ అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. తొలుత పాఠశాలకు విచ్చేసిన షరీఫ్‌కు విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. అసంపూర్తిగా నిలిచిన మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల వసతి గహం, ఉపాధ్యాయుల క్వార్టర్స్, విద్యార్థుల భోజనశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో తరగతి గదులను సందర్శించి విద్యా ర్థులతో ముచ్చటించారు. జిల్లా పరిధిలో వున్న వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ. షరీఫ్ అధికారులకు సూచించారు. నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గహంలో మైనారిటీ సంక్షేమ, మైనార్టీ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి శ్రీనివాసరావు, మైనార్టీ కార్పొరేషన్ ఈడి హైఫా, వక్ఫ్‌బోర్డు ఇన్స్‌పెక్టర్ కుదావన్, ఉర్దూ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఖాజా మొహిద్దీన్ పాల్గొన్నారు.

షరీఫ్‌ను కలిసిన ఆవాజ్ బృందం

మైనారిటీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారులు జనాబ్ మహమ్మద్ అహ్మద్ షరీఫ్ మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా మైనార్టీ నాయకులు కలిశారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమస్యల పై షరీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని, జిల్లా లో మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటుకు, స్థల అనుమతులు కేటాయింపులు జరపాలని వినతి పత్రం అందజేసి కోరారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ, కోశాధికారి షేక్ చాన్ బాషా, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ నజీర్ భాష, సయ్యద్ అన్సర్, కోవూరు మండలం కార్యదర్శి మహమ్మద్ సర్దార్ అహమ్మద్ లున్నారు.

సమస్యలను వివరిస్తున్న ఆవాజ్ నాయకులు

క్రిస్మస్ శభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు

క్రీస్తు బోధనలు ఆచరణీయమని మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణుకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కందుకూరు నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులకు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకుఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులందరూ భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండగ జరుపుకోవాలని ఆయన ఓప్రకటనలో ఆకాంక్షించారు.

డిఎంహెచ్‌ఒకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సుజాతను మంగళవారం ఎపి ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ అసోసియేషన్ అధ్యక్షుడు మన్నేపల్లి పెంచలరావు ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు డిఎంహెచ్‌ఒకు శుభాకాంక్షలుతెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరాజు రామకష్ణ,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ ,కోశాధికారి వి ఎం వి ప్రసాద్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్ పెంచలయ్య ,ఉపాధ్యక్షులు కరుణమ్మ,కిరణ్, సతీష్ సంయుక్త కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్,విజయ కుమార్,కష్ణ కుమార్ ,సువర్ణ,రాష్ట్ర మహిళా కో చైర్ పర్సన్ స్వర్ణలత,నెల్లూరు సిటీ అధ్యక్షులు రామకష్ణ,కోశాధికారి సురేష్,ఆర్గనైజింగ్ కార్యదర్శి షంషుద్దీన్,ఉపాధ్యక్షులు మధు,చెంచయ్య,మధు ఉన్నారు.

శుభాకాంక్షలు తెలుపుతున్ననాయకులు

సెమీ క్రిస్మస్ సంబరాలు

కందుకూరు : పట్టణంలోని పామూరు రోడ్డులోని బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడారు. అతిథిగా వచ్చిన ఫాదర్ బాల సుందరం సందేశమిచ్చారు. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపిమున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఐదున్నర గంటల నుండి 6:30 గంటల వరకు స్థానిక కుక్కలగుంట ప్రాంతంలోని వెహికల్ షెడ్ వద్ద చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు ధర్నా నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారం పై దష్టి పెట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, యూనియన్ నగర అధ్యక్షులు ఆర్ఎం సునీల్ కుమార్ మాట్లాడారు. నగరపాలక సంస్థలో చిన్నపాటి సమస్యలు సైతం పరిష్కారం కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈఎస్ఐ పేరుతో జీతాలలో డబ్బులు కట్ చేస్తున్నప్పటికీ వారికి ఈఎస్ఐ ద్వారా ఏ రకమైన ప్రయోజనాలు అందడం లేదన్నారు. నగరపాలక సంస్థ వైపు నుండి సరైన పర్యవేక్షణ లేకపోవడమే కారణమన్నారు. పెరిగిన నగర జనాభా విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర కార్యదర్శి ఎం అశోక్, డ్రైవర్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మనోజ్,జయకుమార్, లోకేష్,శివ,షఫీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న నాయకులు

కాల్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల దష్ట్యా వాటి సత్వర పరిష్కారినికై కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నందు మంగళవారం నుంచి ఒక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారిణి పి. సత్యవాణి తెలిపారు.ఈమేరకు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. వివరాలకు 8331057182, 83310 57218 నెంబర్లకుసంప్రదించాలన్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..

కందుకూరు : మండలంలోని మోపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కారణంగా రైతులు వరి ,మినుము,పొగాకు మిరప, ఇతర పంటలలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు తీసుకొని బయటకు పంపాలని సూచించారు. వరిలో పైపాటుగా వేసే ఎరువులను వర్షాలు తగ్గిన తర్వాత అవసరాన్ని బట్టి వేసుకోవాలని, యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని, అవసరాన్ని బట్టి వేసుకోవాలన్నారు. పొగాకు వేసే రైతులు రాబోయే రోజుల్లో పొగాకు మార్కెట్ తగ్గే అవకాశం ఉంది కావున పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని తెలిపారు.మాచవరం పశు వైద్యాధికారి డాక్టర్ వై.చెన్నకేశవలు మాట్లాడారు. అనంతరం మండల వ్యవసాయాధికారి వి రాము రైతు సేవా కేంద్రం తరఫున మార్క్ ఫెడ్ ద్వారా సరఫరా అయిన 12..0 మెట్రిక్ టన్నుల యూరియా ను తనిఖీ చేసి రైతులకు పంపిణీ చేశారు. మార్కెటింగు సూపర్ వైజర్ షేక్ ఖాసిం, మోపాడు గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ.రమణయ్య ఉన్నారు.

గుడ్లూరు రూరల్ : మండలంలోని పరకొండపాడు పూరేటిపల్లి రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ది కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. పూరేటిపల్లి,వ్యవసాయాధికారులు,రైతులు పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

అక్రమాలను అడ్డుకోవాలి

మాట్లాడుతున్న వెంకట్రావ్

ప్రజాశక్తి-కావలి

దివ్యాంగుల కాలనీలో అక్రమాలు అడ్డుకోవాలని దివ్యాంగుల నేత మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో సోమవారం ఆర్.డి.ఒ. కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ. ఎం.వంశీకృష్ణకు మండవ వెంకట్రావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండవ వెంకట్రావు మాట్లాడుతూ తమ ఇళ్ల స్థలాలను సకలాంగులు కొంతమంది ఆక్రమించారని తెలిపారు. తమను దౌర్జన్యంగా తరిమారన్నారు. తమలో కొంతమంది కట్టిన ఇళ్లను పడగొట్టారన్నారు. వీటికి సంబంధించి మొత్తం 19 ప్లాట్లు అమ్ముకోవటం కాని ఆక్రమణ సకలాంగులు అక్రమ కట్టడాలు నిర్మించడంగా జరుగుతున్నాయన్నారు. ఈ విధంగా దివ్యాంగుల కాలనీలో అక్రమాలు, వివిధేలు, వారి కుటుంబాలు అక్రమంగా కట్టుకుంటుంటే తాము ఎక్కడికెళ్లాలని ప్రశ్నించారు. ప్రభుత్వ రక్షణలో దివ్యాంగులకు ఇల్లు కట్టుకోనే సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అలా జరగని పక్షంలో ఫిబ్రవరి ఆఖరి వారంలో నిరాహార దీక్షలకు సిద్ధమని తెలియజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని బండగానిపల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్యంను ఎంపిడిఒ అప్పాజీ ఆకస్మిక తనిఖీ చేసి అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం బండగానిపల్లిలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించి ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు, వీధిలైట్లు మరమ్మతులపై పంచాయతీ కార్యదర్శి చిన్నబాబుతో చర్చించి పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు మండలంలో జరుగుతున్న పారిశుధ్య మరమ్మతులు తదితర పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అలసత్వం వీడాలి లేకపోతే చర్యలు తప్పవన్నారు. గ్రామాలలో విష్యజ్వరాలు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పారిశుధ్యం తోపాటు బ్లీచింగ్ చల్లించి ఆరోగ్య సిబ్బందితో కలిసి దోమలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలతో మెళకువలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తలసేమియా బాధితులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి-కావలి : రెడ్‌క్రాస్ సొసైటీ తలసేమియా డే కేర్ సెంటర్‌లో మంగళవారం తలసేమియా వ్యాధి పీడిత బాలలకు ఉచితంగా రక్తమార్పిడి నిర్వహించారు. రక్త కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమ్య పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తలసేమియా డే కేర్ సెంటర్ సబ్ కమిటీ కన్వీనర్ కె హరినారాయణ రెడ్డి, సభ్యులు కల్లయ్య, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు. రక్తమార్పిడి చేయించుకున్న వారికి జెవివి అధ్యక్ష కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హరనాథ్ పౌష్టికాహార కిట్టు, మందులు అందజేశారు.

ఎక్సైజ్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని నాటుసారా తయారీ రవాణా అమ్మకాలు, ఇతర ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరాల నియంత్రణ కోసం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నెల్లూరు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా కలిసి జిల్లాలోని పలు ప్రాంతాలలో రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం బోగోలు మండలంలోని కప్పరాల తిప్ప, బోగోలు, చెంచులక్ష్మీపురం, నాగులవరం, సోమేశ్వరపురం గ్రామాలలో విస్తృత దాడులను నిర్వహించారు. ఈ దాడులలో ఎటువంటి ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరములు కనుగొనలేదని తెలిపారు. గ్రామాలలోని ప్రజలకు మత్తు పదార్థాల మద్యపానం సేవించడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. నాటుసారా తయారీ మరియు విక్రయాల ఇతర మత్తు పదార్థాల గురించి ఎవరైనా అమ్మకాలు సాగిస్తే సమాచారాన్ని స్టేషన్లో ఉన్నతాధికారులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో జె.రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నెల్లూరు, జగదీష్ రెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ నెల్లూరు, కావలి ఎసిఐ ఎం.దేవిక, బుచ్చిరెడ్డిపాలెం ఇన్‌ఛార్జ్ సిఐ జలీల్‌ఖాన్, కోవూరు ఎసిఐ, వారి సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులను కాపాడాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించి ఆ రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మాలకొండా రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో తూకాల్లో తేడాలు ధరల్లో వ్యత్యాసం కల్తీల జోరు జరుగుతున్న తరుణంలో అధికారులు వినియోగదారులను చైతన్య పరచడానికి వినియోగదారుల రక్షణ చట్టంపై అవగాహన కల్పించాలని కోరుతున్నామన్నారు. ఈ చట్టంపై ప్రజలు అవగాహన పెంచుకొని రక్షణ పొందాలని కోరారు.

బుడంగుంటలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ద్వారా నెల్లూరు పట్టణం నివాసులు క్రిష్ణ జన్మదినం సందర్భంగా మంగళవారం బుడంగుంటలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాత క్రిష్ణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. సంయుక్త సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవలను తన స్నేహితుడు జశ్వంత్ డానియల్ ద్వారా తెలుసుకొని నేడు పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

మాట్లాడుతున్న ఎడిఎ దేవసేనమ్మ

వెన్నవాడలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వెన్నవాడ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయాధికారి కె.కిషోర్ బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ మాట్లాడుతూ వరిసాగులో రైతులు, ఎరువులను ఎక్కువ మోతాదులో వాడకుండా భూసార పరీక్షలు అనుగుణంగా దిగుబడులు వినియోగించాలని సూచించారు. ప్రస్తుత చలి వాతావరణంలో జింకులోపం వరిలో కనిపిస్తుందన్నారు. జింకులోపం నివారణ లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున జింక్ సల్ఫేట్ వారంరోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసి నివారించుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి కె కిషోర్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. సాగు చేస్తున్న పంటలను తప్పనిసరిగా ఈ పంటలో నమోదు చేసుకోవాలని, పంట లోను తీసుకోని కౌలు రైతులు తప్పనిసరిగా పంటల బీమా ప్రీమియం చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విఎఎ ఐ.దీప, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-కావలి : చదువుతోపాటు క్రమశిక్షణ కలిగినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం రాత్రి కావలి పట్టణం శాంతి నగర్‌లోని సెంటాన్స్ స్కూల్లో జరిగిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది ఎంఎల్ఎకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందితో కలిసి ఆయన కేకును కట్ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ యేసు క్రీస్తు ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. పవిత్రమైన పాఠశాల ప్రాంగణంలోకి రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. 7ఏళ్ల కష్టపడి చదివితే అది 50ఏళ్ల జీవితానికి మార్గం అవుతుందన్నారు. ప్రతి అవకాశం రేపటి విజయానికి నాంది అవుతుందని తెలిపారు.

ప్రభుత్వాస్పత్రిలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కావలి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ఎఒ సుమతికి అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పెంచలయ్య, కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రధానంగా ఈ ఆస్పత్రికి పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ప్రతిరోజు వందలాది మంది వైద్యం కోసం వస్తుంటారని, యాక్సిడెంట్ కేసులు కూడా వస్తుంటాయని, ప్రధానమైన ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం రోగులకు అందడం లేదని, పెరాల్సిస్ కేసులు, గర్భిణులతోపాటు చిన్నచిన్న కేసులను కూడా పరికరాలు లేవని నెల్లూరు పంపుతున్నారన్నారు. అందువల్ల పేదలు డబ్బులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం మాత్రం మంచి వైద్యాన్ని అందిస్తున్నామని చెబుతుందని తెలిపారు. కానీ అది ఆచరణలో జరగడం లేదన్నారు. అంతేకాకుండా ఆసుపత్రి ఆవరణంలో రోడ్డు కూడా సక్రమంగా లేక గుంటలు పడి మట్టి రోడ్డుల మారిందని, దానివల్ల రోగులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పరిసరాలు కూడా సక్రమంగా లేదని డ్రైనేజీ సమస్య కూడా ఉన్నదని ముఖ్యంగా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ఆసుపత్రి అని తెలిపే నేమ్ బోర్డ్ కూడా లేదని తెలిపారు. దానివల్ల ఆసుపత్రిని గమనించలేక పలు ఇబ్బందులు పడుతున్నారని, ఇది చాలా విచారకరమైన విషయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన వైద్యం అందించాలని, ఆస్పత్రిలో నెలకొని ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మధు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

చెత్తరహిత 'కావలి' సాధనకు కృషి

ప్రజాశక్తి-కావలి

తులసి కోటను ప్రారంభిస్తున్న కమిషనర్

కావలిని చెత్తరహిత పట్టణంగా, పరిశుభ్రతకు మారుపేరుగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేద్దామని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. నాలుగవ వార్డులోని అయిదు లాంతర్ల కూడలిలో చెత్త కేంద్రంగా ఉన్న కూడలిలో తులసి మాత కోటలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడంటే అక్కడ చెత్త వేయకుండా పవిత్రతకు మారు పేరైన తులసి కోటలను ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు చేస్తున్న కృషికి ప్రజల నుంచి సహకారం లభిస్తోందని తెలిపారు. నాలుగవ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి సోమిశెట్టి ఉమామహేశ్వరరావు, తెలుగు మహిళానేత అరుణప్రియ దంపతుల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర, శ్రీ కృష్ణ, తులసీమాత పూజలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మూడవ వార్డు ఇన్‌చార్జి కమల్ కుమార్, నాగసూరి సురేష్, కృష్ణ, 35 వార్డు ఇన్‌ఛార్జి తుళ్ళూరు శ్రీను, ఉప్పాలశీనయ్య, శివ, బి.సి ఐక్యతా భవన్ ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాద్‌రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

స్థానిక రవి నర్సింగ్ హోమ్‌లో మంగళవారం కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన విస్తృత కార్యవర్గ సమావేశంలో 2025 స్టిక్కర్ క్యాలెండరును గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ ఆవిష్కరించారు. ముందుగా తబలా విద్వాంసులు జాకీర్ హుస్సేన్, ప్రముఖ దర్శకులు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్యామ్ బెనగల్ మృతికి ఒక నిమిషము సంతాపం ప్రకటించారు. తదుపరి జె.వి.వి. గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒకవైపు సైన్సు అభివద్ధి చెందుతుంటే మరోవైపు మూఢనమ్మకాలు పెచ్చరిల్లుతున్నా యన్నారు. కావున ప్రజలు, విద్యార్థులు సమాజంలోని మూఢ నమ్మకాలను పారద్రోలుటకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా సామాజిక రుగ్మతులైన బాల్యవివాహాలు, మాదకద్రవ్యాలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమచుట్టూ ఉన్న పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ భావితరాల వారికి ఆరోగ్యవంతమైన సమాజం అందించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బారామశర్మ, జె.వి.వి. జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి. జానకిరామ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు జి.కళ్యాణి, జె.వి.వి. పట్టణ ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, కందికట్టు.నారాయణ, సహాయ కార్యదర్శులు సి.శారద, బండికోటి. చలపతి రావు, కార్యవర్గ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి, మొగిలిశెట్టి. జమున, అమిరిశెట్టి.హాజరత్తయ్య, చిట్టబత్తినకల్లయ్య, హజరత్తయ్య, తదితరులున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న సిఐ గంగాధర్

విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై వారి కుటుంబ సభ్యులకు సైతం అవగాహన కల్పించాలని ఆత్మకూరు సిఐ గంగాధర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో కరెస్పాండెంట్ రామ్మోహన్ రావు ఈవ్‌టీజింగ్, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలన్నారు. ఈవ్‌టీజింగ్, 18 సంవత్సరాలు నిండని బాలికలపై చెడుగా ప్రవర్తించిన వారిపై నిర్భయ, పోక్సో చట్టాల పరిధిలో కేసులు నమోదు చేస్తారని వివరించారు. ఇటీవల ఆత్మకూరు సర్కిల్ పరిధిలో గంజాయి రవాణా, వినియోగం, అమ్మకాలు సాగిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. చెడు మార్గంలో ప్రయాణించాలని అనుకునే వారితో దూరంగా ఉండి బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకు రావాలని సూచించారు. అనంతరం కరెస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, సిఐ గంగాధర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను కించపరిస్తే పట్టించుకోరా..!

- సిఎం, డిప్యూటీ సిఎం, ప్రతిపక్ష నేతలపై సిపిఎం ఆవేదన

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

పార్లమెంట్‌లో అమిత్‌షా, అంబేద్కర్‌ను కించపరచి మాట్లాడినా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమైన విషయమని సిపిఎం సీనియర్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల కార్యదర్శి మారుపూడి రాధాకృష్ణయ్యతో కలిసి, స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తే ప్రధాని మోడీ వాళ్ళను అరెస్ట్ చేయిస్తాడని భయపడ్డారా.. అని ప్రశ్నించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు అంబేద్కర్‌ను కించపరచిన అమిత్‌షాను మందలించకపోగా, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, విపక్షాల మీదకు ఎదురు దాడికి దిగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జమిలీ ఎన్నికలను, అమిత్‌షా అంబేద్కర్‌ను కించపరచిన విషయాల నుండి ప్రజలను పక్కదారి పట్టించడానికి బిజెపి నాయకులు ఈ అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో వామపక్షాల ఆధ్వర్యంలో 30వ తేదీన అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు, రాజ్యాంగాన్ని అభిమానించే అభ్యుదయవాదులు, దళితులు, అట్టడుగు వర్గాల ప్రజలు మిక్కిలిగా కదిలొచ్చి, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

శాశ్వత సభ్యత్వంతో సముచిత స్థానం

ప్రజాశక్తి-మర్రిపాడు

టిడిపి శాశ్వత సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరులోని ఆనం నివాసంలో రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో పొంగూరు కండ్రిక గ్రామ టిడిపి నాయకులు గుర్రం తిరుపాలు లక్ష రూపాయలు చెల్లించి మంత్రి ఆనం చేతుల మీదుగా టిడిపి శాశ్వత సభ్యత్వం పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టింది ఎన్‌టిఆర్ అని గుర్తు చేశారన్నారు. టిడిపి సభ్యత్వం ఒక రూపాయి నుంచి నేడు రూ.100 శాశ్వత సభ్యత్వం లక్ష వరకు చేరిందన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం గుర్తింపుగా మారిందని తెలిపారు. టిడిపి ఆవిర్భావంతో తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా ఎన్‌టిఆర్ ఒక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. దేశంలో మొదటిగా కార్యకర్తలకు బీమా సౌకర్యం తీసుకొచ్చింది టిడిపి అని అన్నారు.

కిమ్స్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న 'కిమ్స్' ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరినాయుడు

నెల్లూరు కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్‌లో న్యూరాలజీ విభాగంలో అత్యంత అరుదైన క్లిష్టమైన చికిత్సను డాక్టర్లు చేపట్టారు. ఈ సందర్భంగా కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు ప్రెస్‌మీట్ నిర్వహించిన వివరాలను తెలియజేశారు. గూడూరుకు చెందిన కె.వీరయ్య కుమారుడు 39యేళ్ల రాజేష్ గత పది రోజులుగా జ్వరంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో రెండు సార్లు ఫిట్స్ రావడంతో అత్యవసర పరిస్థితుల్లో కిమ్స్ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. హాస్పిటల్‌లోని ఎమర్జెన్సీ విభాగంలో చికిత్స అందిస్తున్న సమయంలోనూ అతనికి ఫిట్స్ వస్తూనే ఉన్నాయి. దాంతో పేషెంట్ స్పృహలో లేకపోవడంతో అత్యవసరంగా చేసిన పరీక్షల్లో గుండె, కిడ్నీ, లివర్, ఊపిరితిత్తులు, మెదడు ఎఫెక్ట్ అయినట్లు తేలింది. జ్వరానికి సంబంధించిన నిర్వహించిన కొన్ని పరీక్షల్లో స్రబ్ టైఫస్ ఇన్‌ఫెక్షన్ వచ్చినట్లు నిర్ధారించారు. ఈ క్రమంలో పేషెంట్ 5రోజుల పాటు వెంటిలేటర్ మీద కోమాలోనే ఉన్నారు. టీమ్ వర్క్ ద్వారా కిమ్స్ హాస్పిటల్‌లో ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ వి.అభినయరెడ్డి, చీఫ్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ వి.జగదీష్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ వై.రవి కిరణ్, ఎమర్జెన్సీ విభాగం హెచ్ఒడి డాక్టర్ సిఎస్ శ్రీనివాసరెడ్డి సహకారంతో 24గంటల క్రిటికల్ కేర్ వార్డులో పర్యవేక్షిస్తూ వైద్యం అందించారు. పేషెంట్ కోలుకొని మంగళవారం డిశ్చార్జ్ అయ్యాడని టి.గిరినాయుడు తెలియజేశారు.

వెంకటమ్మకు ఎంఎల్ఎ నివాళి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం సాంబశివపురంకు చెందిన టిడిపి నాయకుడు యర్రాజొన్న శ్రీహరి తల్లి యర్రాజొన్న వెంకటమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం సాంబశివపురంలోని వారి నివాసానికి చేరుకొని యర్రాజొన్న వెంకటమ్మ మృతదేహాన్ని దర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వర రావు, నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

పూడికతీత పనులు చేపట్టండి..

పూడికతీత లేని కాలువ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలో చెరువు రెండవ నంబరు తూము కింద ఉన్న కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు. పేరారెడ్డిపల్లె, వెంకట్రావుపల్లె, ఆత్మకూరు గ్రామాల పొలాలు సుమారు 250 ఎకరాల విస్తీర్ణం ఉంది. సుమారు 3 నెలల క్రితం పంట కాలువలలో మురుగునీరు పూడికతీత పనులను రూ.22 లక్షల వ్యయంతో చేశారు. అయినప్పటికీ ఈ తూము కింద ఉన్న పూడికతీత పనులను వదిలేశారు. ఫలితంగా సమద్ధిగా నీరు ఉన్నప్పటికీ ఆ నీరు పంటలు పండేందుకు ఉపయోగపడే అవకాశం లేకుండా పోయింది. అందిపుచ్చుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇరిగేషన్ అధికారులు సాగునీటి నిర్వహణ సంఘ సభ్యులు గమనించి సాగునీటి కాలువల పూడికతీత పనులను చేపట్టాలని వెంకట్రావు పల్లె రైతాంగం కోరుతున్నది.

తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు గ్రామం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ముగ్గురమ్మల తిరునాళ్ల ఏర్పాట్లపై కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి వివిధ శాఖలను సమన్వయం చేసి ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యుత్, పురపాలక, అగ్నిమాపక శాఖలు, దేవాదాయ శాఖ అధికారులు తిరునాళ్లకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. సమీక్షా సమావేశంలో డిఎస్‌పి శ్రీధర్, తహశీల్దార్ లక్ష్మీ నారాయణ, దేవదాయ, ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

27న వైసిపి పోరుబాట

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలతో మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో కరెంటు ఛార్జీల బాదుడుపై 27న వైసిపి పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. మంగళవారం ఆత్మకూరులోని మేకపాటి కార్యాలయంలో వైసిపి పోరుబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికల సమయంలో కరెంటు ఛార్జీలు పెంచమని, ఉన్న కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామని హామీనిచ్చిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన ఆరు నెల కాలంలోనే పేదలపై వేల కోట్లు బాదుతున్న కూటమి సర్కార్‌పై నిరసన స్వరం వినిపించేందుకు నియోజకవర్గ కేంద్రమైన ఆత్మకూరులోని ఎంజిఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ నుండి విద్యుత్‌శాఖ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేస్తామన్నారు. ప్రజల కోసం, ప్రజల తరపున చేస్తున్న ఈ నిరసన ర్యాలీ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల వైసిపి కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి డాక్టర్ ఆదిశేషయ్య, మాజీ సొసైటీ ఛైర్మన్లు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, మాజీ ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, జెసిఎస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి, పాలేటి వెంగళరెడ్డి, బట్రెడ్డి జనార్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల వైసిపి జెసిఎస్ కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి 27వ తేదీన వైసిపి పోరుబాట కార్యక్రమం ఆత్మకూరులో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మాజీ ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆత్మకూరులోని ఎంజిఆర్ మెమోరియల్ మున్సిపల్ బస్టాండ్ నుండి విద్యుత్ శాఖ కార్యాల వరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. గ్రామ జెసిఎస్ కన్వీనర్లు, నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఈ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

క్రిస్మస్ కానుకలు అందజేత

ప్రజాశక్తి - ఉదయగిరి : క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీలకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్నయాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని చర్చిలకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అందజేసిన స్వీట్స్ బాక్స్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతిఒక్కరూ ప్రత్యేక ప్రార్థనలతో జీసస్‌ను ప్రార్థించాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధిని తలుస్తున్న ముందుకు సాగుతున్న ఎంఎల్ఎ కాకర్లను శాశ్వత ఎంఎల్ఎగా నిలిచేందుకు ప్రతి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలన్నారు. కార్యక్రమంలో బొజ్జ నరసింహులు, నల్లిపోగు రాజా ఖాంసా, సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జి సి రమణారెడ్డి పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-ఎఎపేట

మండలం లోని పెద్దబ్బీ పురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమంగా 18 మద్యం బాటిళ్లను తీసుకెళుతుండగా ఆ వ్యక్తిని అనవసముద్రం గ్రామ సమీపంలోని వినాయక సెంటర్ వద్ద పట్టుకొని సీసాలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎ.సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమంగా తరలించే మద్యంను ఇటీవల పట్టుకున్నామని, మళ్లీ ఇది పునరావృతం కాకుండా ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి ఉన్నామన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విట్స్‌లో 'గెస్ట్ లెక్చర్'

ప్రజాశక్తి-కావలి

విట్స్ ఇంజనీరింగ్ కళాశాల సి.ఎస్., సి.ఎ.ఐ విభాగంలో మంగళవారం "రియల్ టైం అప్లికేషన్స్ ఆఫ్ మెషిన్ లెర్నింగ్" శీర్షికపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి టి.సి.ఎస్. ఇంజనీరు మహేంద్ర రెడ్డి ప్రసంగించారు. మెషిన్ లెర్నింగ్‌లో వాస్తవిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఎ.ఐ విభాగాధిపతి డాక్టర్ మహేశ్వర రెడ్డి సదస్సును ఉద్దేశించి భవిష్యత్తులో ఆర్టిఫిసియల్ ఇన్టెలిజెన్సి ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శేషయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలుచోట్ల ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త షేక్.షకీల మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడిపిఒ సునీలత, సూపర్‌వైజర్ రత్నమ్మలు పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ పర్వదిన విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని చిన్నారులకు చేసిన క్రిస్మస్ తాత వేషధారణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం వారికి మిఠాయిలు, పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆయా విజయ, తల్లులు పాల్గొన్నారు.

కావలి నలంద ఈ టెక్నో స్కూల్లో...

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని వెంగళరావు నగర్‌లో ఉన్న నలంద ఈ టెక్నో స్కూల్లో ప్రిన్సిపాల్ ఎస్‌కె.ఫరీదా బేగం ఆధ్వర్యంలో మంగళవారం ప్రీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ప్రీ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా పాఠశాలలో చిన్నారులు వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని అలరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నలంద విద్యాసంస్థల ఎమ్.డి.మజహర్ మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో ఎమ్.డి.మజహర్ డైరెక్టర్ వసీం, ఫహీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్తాబైన చర్చ్‌లు..

ప్రజాశక్తి-వరికుంటపాడు : నేడు జరగబోయే క్రిస్మస్ వేడుకలకు మండలంలోని అన్ని చర్చ్‌లలో మంగళవారం ఏర్పాట్లు చేశారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ప్రత్యేక లైటింగ్, రంగు కాగితాలతో సుందరంగా అలంకరించారు. చర్చిల వద్ద స్టార్ ఆకారంతో విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేశారు.

కొండబిట్రగుంటకు ప్రత్యేక బస్సు

ప్రజాశక్తి-కావలి



ఇకపై ప్రతీ శనివారం బిలకూట క్షేత్రం కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్లు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు నడుపనున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్ ఆర్‌టిసి జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, ఎంఎల్ఎ దగ్గుమాటి వెంకట కష్ణారెడ్డిల ఆదేశం మేరకు ఈ సర్వీసును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

27న వైసిపి పోరుబాట

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్ ఛార్జీల పెరుగుదలకు నిరసనగా ఈనెల 27న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని వైసిపిజిల్లా కార్యాలయంలో పోరుబాటకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఇష్టారాజ్యంగా విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నారని విమర్శించారు. సమావేశంలో వైసిపి నగర నియోజకవర్గ ఇన్చార్జి, ఎంఎల్సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎల్సి మేరిగ మురళీధర్, ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ఇల్లు లేని నిరుపేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి గహ నిర్మాణం కోసం రూ. 5 లక్షల రుణం మంజూరు చేయాలని సిపిఐ నగరకార్యదర్శి అరిగెల సాయి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు, నెల్లూరు నగర సమితి, ఎపి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంతపేట సిపిఐ జిల్లా కార్యాల యం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి అనంతరం వినతి పత్రాలు అందజేశారు. సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడారు. సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు, యాటా శ్రీనివాసులు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు పి జిలానిఖాన్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు, వనజమ్మ, సోఫియా, సాయి లత, రైతు సంఘం నాయకులు శాన్వాజ్, ప్రత్యూష్, రేవంత్ ఉన్నారు.

ఆధార్‌పై అవగాహన

ప్రజాశక్తి- ఉలవపాడు: మండలంలోని వీరేపల్లి, చాగొల్లు గిరిజన కాలనీలో జరుగుతున్న ఆధార్ కార్యక్రమా లపై మంగళవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజిత ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వీరేపల్లిలోతూర్పు గిరిజన సంఘం కుటుంబాలతో మాట్లాడారు. భవిష్యత్తులో పిల్లలకు ఉపయోగపడే విధంగా జనన ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ సంబంధిత దానిపై వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీఓ ఎన్. విజయ, తహశీల్దార్ వి.లావణ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రెయిన్‌బో స్కూల్లో సెమీ క్రిస్మస్

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: నగర పంచాయతీలోని రెయిన్‌బో హై స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహిం చారు. ఆ వేడుకలలో నగర పంచాయతీ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏసుప్రభువు బోధించే శాంతి, సహనం, పరోపకారాలు అనే సద్గుణాలను ప్రతి ఒక్కరూ పాటించా లన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకల లో చిన్నారు లతో పాల్గొనడం ఎంతో ఆనం దంగా ఉంద న్నారు. అనంతరం పిల్లలతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిట్టిబాబు, స్కూల్ సిబ్బంది, పాల్గొన్నారు.

గురుకులంలోని టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

గురుకులంలోని టీచర్ల సమాస్యలను పరిష్కరించాలని ఆ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ గురుకులంలో అవుట్‌సోర్సింగ్ టీచ్చర్స్, లెక్చరర్స్ నియామక విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి కాంట్రాక్టు రెసిడెన్షియల్ విధానంలో నియామకాలు చేపట్టాలని, ఇప్పటి వరకు పనిచేస్తున్న వారికి 2022 పిఆర్‌సి ప్రకారం వేతనాలు చెల్లించాలని ఎపి గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలల అవుట్‌సోర్సింగ్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఈ మేరకు ఐటిడిఏ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధర్నా అనంతరం ఐటీడీఏ ఏ.పీ.ఓ.ఆర్ శ్రీనివాసులకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకులు దినారి ప్రభాకర్ , గిరిజన గురుకుల అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల యూనియన్ నాయకులు మాట్లాడారు. వీరంతా గత 40 రోజులుగా అవుట్ సోర్సింగ్ విధానంలో వెట్టి చాకిరి చేస్తున్నారని అన్నారు. చాలీచాలని జీతాలతో అనేక సంవత్సరాల నుండి కనీస అవసరాలు తీర్చగలిగేటటువంటి పరిస్థితి లేకుండా జీవించారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పరిస్థితి నుండి విముక్తి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని కోరుతూ అనేక రూపాలలో ఆందోళన చేస్తూ ఉన్నామని అన్నారు . ఎన్నో ఏళ్లుగా రాత్రినకా పగలనకా గిరిజన బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్న వీరందరికీ కనీసం డైలీ వేజ్ కార్మికు ఇచ్చే వేతనం లేకుండా ప్రభుత్వం మొండి చేయి చూపించడం దుర్మార్గపూరితమైన చర్య అని అన్నారు. అందులోనూ మెగా డీఎస్సీ పేరుతో గిరిజన గురుకుల టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని ప్రభుత్వం చెప్పడం సరైన చర్య కాదన్నారు. ఈ నేపథ్యంలో మా సర్వీసు అంతా అగమ్య గోచరంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు

ధర్నా చేస్తున్న నాయకులు

గొంతెమ్మ కోరికలు ఏమీ కోరడం లేదన్నారు. 20 22లో పిఆర్‌సిని తమకు వర్తింపచేసి తద్వారా జీతాలు పెంచాలని, అవు ట్సోర్సింగ్ రద్దుచేసి తమ అందర్నీ సిఆర్టిలుగా ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత 40 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఏఎస్ఆర్ జిల్లా కొయ్యూరు గురుకుల పాఠశాలలో వంతల మనోజ్ అదృశ్యమై చనిపోవడం పై సమగ్రమైన విచారణ జరిపి ఆ కుటుంబానికి పది లక్షల ఎక్స్ గ్రేషియా అందించడమే కాక ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో మరెక్కడా జరగకుండా ఉండాలంటే ఉపాధ్యాయులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి వారందరినీ విధుల్లోకి వచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు కళ్యాణం శ్రీనివాసులు, కోట శ్రీనివాసరావు, కళ్యాణి,మహమ్మదా, శిరీష, కళ్యాణ్, దిల్షాద్,సుభాని బేగం, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మాతా శిశుమరణాలు సంభవిస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు: మాతా శిశు మరణాలు జరగకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. మంగళవారం తిక్కన ప్రాంగణంలో మాతా శిశు మరణాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గత మూడు నెలల్లో మూలాపేటకు చెందిన మాధవి, కోవూరు కు చెందిన మునిరత్నమ్మ ల మెటర్నల్ డెత్ జరగడంతో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పీహెచ్సీ సిహెచ్సి డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్ల తో కలెక్టర్ సమీక్ష చేశారు. మరణాలకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మాతాశిశు మరణాలు సంభవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ఆరోగ్య శ్రీ సదుపాయం ఉన్న మాధవిని అడ్మిట్ చేసుకోకుండా జి జి హెచ్ కి రిఫర్ చేయడంపై ఒక ప్రైవేటు వైద్యశాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తగిన విచారణ చేయాలని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ ను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఎన్ఎం, ఆశా వర్కర్ సంబంధిత మెడికల్ ఆఫీసర్లపై తగిన చర్యలు తీసుకోవాలని డియంహెచ్ ఓ కు ఆదేశాలు ఇచ్చారు. ప్రసవాల కోసం ఆసుపత్రులకు వచ్చే హై రిస్క్ కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో హై రిస్క్ కేసులుగా గుర్తించిన వాటిని నూరు శాతం జి జి హెచ్ లో డాక్టర్లకు చూపించి పరీక్షలు చేయించాలన్నారు. ప్రసవం సమయంలో డాక్టర్ ల సూచనలు పాటిస్తూ ఆసుపత్రులలో చేరే విదంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో చేరిన దగ్గర నుండి డిశ్చార్జి అయ్యేవరకు ఆశాలు, ఎ ఎన్. ఎం లు వారు ఎలా ఉన్నారో తెలుసు కోవాలాన్నారు. ఈ సమావేశంలో డి ఎం హెచ్ ఓ సుజాత, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, అడిషనల్ డిఎంహెచ్వో ఖాదర్ వలీ, జి జి హెచ్ నియర్ గైనకాలజిస్ట్, పీహెచ్సీ డాక్టర్లు, పాల్గొన్నారు.

వైసిపిలో గుబులు పుట్టిస్తున్న అరెస్టులు..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత నుంచి వైసిపికి కష్టకాలం ప్రారంభంమైనట్లు తెలుస్తోంది. వైసీపీ అధికారంలోని సమయంలో ఆ పార్టీ నాయకులు కొందరు దూకుడుగా వ్యవహరిస్తూ, తెలుగు దేశం పార్టీపై, ఆ పార్టీ ముఖ్య నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ విరుచుకుపడిన విషయం తెలిసిందే. ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నా యకులను టార్గెట్ చేస్తోందని చెప్పవచ్చు. దాంతో వైసీ పీకి చెందిన ఒక్కో నేత జైలుపాలు అవుతున్నారు. ప్రస్తు తం ఈ అరెస్టుల పర్వం జిల్లాలో ప్రారంభం అయిందని చెప్పొచ్చు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు మందల వెం కట శేషయ్యను ఈ నెల 23వ తేదీన పోలీసులు అరెస్ట్ చేయడం అందుకు నిదర్శనమని చెప్పొచ్చు. జిల్లాలో టీడీపీపై, ముఖ్యంగా సర్వేపల్లి నియోజకవర్గం శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై తీవ్ర వి మర్శల ను సంధించిన వారిలో మొదటి స్థానంలో మందల వెంక ట శేషయ్య ఉండగా తర్వాతి స్థానాన్ని గోవర్ధన్ రెడ్డి మరో ప్రధాన అనుచరుడు, వైసీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్య క్షులు, తోటపల్లిగూడూరు మండలం కోవెరపాలెం గ్రామా నికి చెందిన తలమంచి సురేంద్ర వున్నట్లు టీడీపీలో గుస గుసలు వినిపిస్తున్నాయి. దాంతో మందల వెంకట శేషయ్య తర్వాత అరెస్ట్ కాబోయేది తలమంచి సురేంద్ర బాబు అనే ప్రచారం సర్వేపల్లి నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. మందల వెంకట శేషయ్యపై లైంగిక వేధింపుల కేసు బనాయించిన విషయం తెలిసిందే. ఈ నే పథ్యంలో ఇప్పటికే వైసీపీకి చెందిన కొందరు ముఖ్య నా యకులు పార్టీ మారగా, కొంతమంది పూర్తిగా రాజకీయా ల నుంచి తప్పుకొంటున్నారు. మరి కొంతమంది రాజకీ యాలతో తమకు ఏమాత్రం సంబంధం లేదన్నట్లుగా వ్య వహరిస్తున్నారు. ఏదేమైనా మందల వెంకట శేషయ్య అ రెస్ట్ అంశం జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా సర్వేపల్లినియోజకవర్గంలో హాట్ టాపిక్ అయ్యింది. ఈ

ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

గడిచిన ఆర్నెల్ల పాలనలోనే కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని మాజీ ఎంఎల్ఎ నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మండల పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించారు. విద్యుత్ ఛార్జీల పెంపుపై 27వ తేదీ ఉదయం 9 గంటల నుంచి బుచ్చిరెడ్డిపాలెం లోని వైఎస్ఆర్ విగ్రహం నుంచి జరగబోవు ఈ ధర్నాలో కోవూరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంజినీర్లతో సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు: నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్లు, బిల్డర్లు, సివిల్ ఇంజినీర్లతో అదనపు కమిషనర్ నందన్ మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించి డ్రాఫ్టింగ్ జి.ఒను చదివి వినిపించారు. జనవరి ఒకటో తేదీ నుంచి పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి నూతన విధివిధానాలను నిర్దేశిస్తూ రానున్న జీవో కు సంబంధించి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు ఉంటే నేరుగా కార్యాలయంలో కానీ లేదా వెబ్సైట్లో ఫిర్యాదు చేయవచ్చని అదనపు కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటి ప్లానర్లు వేణు, ప్రకాష్, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్.టి.పి లు, సివిల్ ఇంజనీర్లు, బిల్డర్లు పాల్గొన్నారు.

పలు చర్చీలు ముస్తాబు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: పట్టణంలో క్రిస్టమస్ సందర్భంగా మంగళవారం పలు చర్చిలు రకరకాల విద్యుత్ అలంకారా ణాలతో ముస్తాబయ్యాయి. నాలుగు రోజుల నుంచి పట్టణ ంలో పలుచోట్ల సెమీ క్రిస్టమస్ వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకున్నారు. క్రిస్టమస్ పండుగను క్రైస్తవ మతస్తులు ఆహ్లాదకరంగా జరుపు కుంటున్నారు.

పూలమాలేస్తున్న నాయకులు

ఘనంగా జెడ్డా మస్తానయ్య వర్ధంతి

ప్రజాశక్తి-కొడవలూరు: సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ జెడ్డా మస్తానయ్య వర్ధంతిని మంగళవారం మండలంలోని యల్లాయపాళెంలోని ఆయన స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు గోనె దయాకర్ మాట్లాడుతూ జెడ్డా మస్తానయ్య పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. స్థానిక నాయకులు భూలోక కాంతారావు, దేవకుమారి, నరసయ్య, ఎస్‌కె బాబు, బి.నాగమ్మ, రమణమ్మలు నివాళులర్పించారు.

గీతాంజలిలో ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ వర్క్ షాప్

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజీలో తృతీయసంవత్సరం ఏ.ఐ.ఎం.ఎల్ విద్యార్థులకు ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్ వర్క్ షాప్ ప్రారంభించామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.సందీప్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ అప్లికేషన్ డెవలప్మెంట్ కు పెరుగుతున్న డిమాండ్లను డేటాబేస్ సమీకరణ యాపుల డబ్బింగ్, టెస్టింగ్ ల గురించి అవగాహన ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ వర్క్ షాప్ రిసోర్స్ పర్సన్ గా ఆదిత్య, పవన్ సాయి వ్యవహరించారన్నారు. కార్యక్రమం నిర్వహణ బి.రమేష, బి. పూజిత వ్యవహరించారని తెలిపారు కార్యక్రమంలో సిస్ఇ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ చక్రపాణి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి.నరేంద్ర కుమార్, సిస్‌డిస్ విభాగాధిపతి సాయి ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

సామూహిక ప్రదర్శన క్షేత్రం

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని వెలగపాడు రైతు సేవా కేంద్రం పరిధిలోని కొత్తూరు గ్రామంలో మంగళవారం కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ లోకేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు సమక్షంలో మినుము పంటను సందర్శించడం జరిగింది. మినుము పంట పూత కాయ దశలో ఉంది. బయోమెట్రిక్ అబ్జర్వేషన్స్ తీసుకోవడం జరిగింది. కొత్తూరు గ్రామంలో శనగ పంటను కూడా సందర్శించి తగు సూచనలు అందించారు.